# శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో గో సంరక్షణకి విరాళం

ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 20 (మనం న్యూస్ ): శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో గో- సంరక్షణ నిమిత్తం ఇస్లాంపేట్, విజయవాడ 1 వాస్తవ్యులు కె.వి మోహన్ రావు దంపతులు ₹1,00,005 రూపాయల చెక్కును గోసంరక్షణ నిమిత్తం ఆలయ అధికారులను కలిసి విరాళంగా అందజేశారు.




మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

ఆదివారం | 21 | డిసెంబర్ | 2025 | పేజీలు: 6


# రాష్ట్రంలో గ్రీన్హౌస్ ఎఫెక్ట్ తగ్గించి నెట్ కార్బన్ జీరో చేయటమే లక్ష్యం




## నాలుగో ఏడాది కూడా ఇంధన పరిరక్షణలో జాతీయ స్థాయిలో మొదటి స్థానం

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ చైర్మన్ కె. విజయానంద్

కర్భన రహితంగా రాష్ట్రాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎమ్) చైర్మన్ కె. విజయానంద్ అన్నారు. స్థానిక వివంతా హోటల్ లో శనివారం జాతీయ ఇంధన వారోత్సవాల ముగింపు సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2025 స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవారడ్స్ ప్రధానోత్సవం జరిగింది. ఇంధన పొదుపు గురించి షార్ట్ వీడియోల పోటీలలో అత్యంత ప్రతిభకనబర్చిన విధ్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎమ్) చైర్మన్ కె. విజయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.


వివరాలు 5వ పేజీలో...


# ఆరోగ్య ఆంధ్ర దిశగా వడివడిగా అడుగులు

### అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం.

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







# పారిశ్రామిక పథకాలపై అవగాహన పెంపొందించండి

### ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తితో అడుగులేయాలి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా పోలీస్ స్టేషన్ మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు



**విజయవాడ క్రైమ్ డిసెంబర్ 20 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా 'ఒపోర్ట్యూనిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్' కార్యక్రమం.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.యస్ సూచనల మేరకు పరిసరాలు మరియు నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాది మరియు వాణిజ్య అవకాశాల వంటి అంశాలపై అవగాహన పెంపొందించడంలో తమ పాత్రను పోషిస్తూ 'వ్యక్తిగత సమాజపరిశుభ్రత' సందర్భముగా అన్ని పోలీస్ స్టేషన్లోను, ఏ.సి.పి. ఆఫీసుల్లోనూ, డి.సి.పి.ఆఫీసుల్లో, ఎస్.బి. సి.సి.ఆర్.బి. ఏ.ఆర్. ఆఫీసులలోని పరిసరాలను శుభ్రపరిచి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం,నీటిపారుశుద్ధ్యం మరియు పరిశుభ్రత, మీ పరిసరాల్లో గల మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకొనుటకు తీసుకోవలసిన చర్యలు గురించి సిబ్బందికి తెలియపరచడం జరిగింది. అనంతరం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా తమతోపాటు, చుట్టుపక్కల వారికి కూడా నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాది మరియు వాణిజ్య అవకాశాల వంటి అంశాలపై అవగాహన పెంపొందించడంలో తమ వంతు కృషి చేస్తామని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

## ప్రతి ఒక్కరూ తమతోపాటు గుడ్డ సంచిని పెట్టుకోవాలి




**మేయర్, రాయన భాగ్యలక్ష్మి.**

**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 20 (మనం న్యూస్):** పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మనలో పరివర్తన రావాలని, ప్రతి ఒక్కరూ తమతోపాటు గుడ్డ సంచిని పెట్టుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం, జోనల్ కార్యాలయం 1, చిట్టినగర్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలని ప్రతి ఒక్కరూ తమతో పాటు బయటకు వెళ్లేటప్పుడు తమ తో పాటు నిత్యావసర వస్తువుగా గుడ్డ సంచిని పెట్టుకుని బయటికి వెళితే ఎటువంటి వస్తువు వినియోగం చేసుకున్న ఆ సంచిలో పెట్టుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే మన వంతు సహాయంగా ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లల్లో మొక్కలను నాటుకోవాలని, మిద్దెల పైన కూరగాయలను పండించుకోవచ్చు అని, తద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పర్యావరణాన్ని కూడా పరిరక్షిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ రాబోయే తరానికి మన ఇవ్వగలిగే ఆస్తి ప్రకృతి వనరులని, కావున పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధిస్తూ, సుస్థిరత్వం సాధించడంలో విజయవాడ నగరపాలక సంస్థను ఒక మోడల్ గా ఉంచాలని అది భావితరాలకు మాత్రమే సాధ్యమని, అక్కడ వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల మూడు సర్కిళ్ళు, అన్నీ వార్డుల్లో, ప్రతి సచివాలయంలో కార్యక్రమం జరిపి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణ, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై శ్రీనివాస్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## కంబంపాటి రామ్మోహన్ రావు కు సుజనా పరామర్శ

**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 20 (మనం న్యూస్):** టీడీపీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు తల్లి వెంకట నరసమ్మ కు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాళులు అర్పించారు.. అనారోగ్యం కారణంగా ఇటీవల వెంకట నరసమ్మ తనువు చాలించారు.. శనివారం పెద అవుటుపల్లి లోని కంభంపాటి నివాసానికి వెళ్లిన సుజనా చౌదరి కంభంపాటి వెంకట నరసమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.. అనంతరం రామ్మోహనరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సుజనా చౌదరి ఆకాంక్షించారు.



## పీ 4 పథకం కింద నిరుపేదలకు స్వయం ఉపాధి సాధనాల పంపిణీ

**తోపుడు బండ్లు, ఇస్త్రీ బండి అందజేసిన సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు**



**విజయవాడ సెంట్రల్ డిసెంబర్ 20 (మనం న్యూస్):** సింగ్ నగర్లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద, జీవనోపాధి కోసం రోడ్ల పక్కన చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న నిరుపేదలకు పీ -4 పథకం కింద ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నియోజకవర్గంలోని 29, 59, 58, 61 డివిజన్లకు చెందిన నిరుపేద కుటుంబాలకు తోపుడు బండ్లు, అలాగే రజక సోదరికి ఇస్త్రీ బండిని స్వయంగా తన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా, ప్రజల అవసరాలకు అనుగుణంగా అదనపు సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎప్పుడూ వెనుకడుగు వేయకుండా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకొస్తున్నాయని, ముఖ్యంగా నిరుపేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని నిరుపేదలు, స్ట్రీట్ వెండర్ల ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా తన వ్యక్తిగత నిధుల నుంచి ఇప్పటివరకు 400 లకు పైగా తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, ఇస్త్రీ బండ్లు, దివ్యాంగులకు ట్రై-బ్యాటరీ సైకిళ్లు, వినికిడి సమస్య ఉన్నవారికి చెవిటి యంత్రాలు వంటి అనేక ఉపాధి సాధనాలను అందిస్తున్నామని..ఈ వస్తువుల పంపిణీ కేవలం తాత్కాలిక సహాయం మాత్రమే కాదని, లబ్ధిదారుల ఆత్మగౌరవాన్ని పెంపొందించి, స్వయం ఉపాధి కల్పించి, వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించేందుకు అవసరమైన వనరులు అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని... స్ట్రీట్ వెండర్లను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతోందని, అలాగే పలు స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకుని అవసరమైన పరికరాలు అందిస్తున్నామని, అవసరమైన సందర్భాల్లో తన సొంత నిధుల నుంచే సహాయం అందిస్తున్నానని, ఈ సమగ్ర విధానం ద్వారా చిరు వ్యాపారులు తాత్కాలిక సహాయంపై ఆధారపడకుండా, దీర్ఘకాలికంగా ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కలుగుతుందని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, క్లస్టర్ ఆల తారకరామారావు, 61వ డివిజన్ అధ్యక్షులు ఆకుల సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రతి డివిజన్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి



**సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా**

**విజయవాడ సెంట్రల్ డిసెంబర్ 20 (మనం న్యూస్):** సెంట్రల్ నియోజకవర్గం లోని 30వ డివిజన్ రామకృష్ణాపురం ఫ్లైఓవర్ క్రింద నూతనంగా 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నకు ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారుఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న పరిస్థితిని మార్చి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని, గత ఏడాది ఎనిమిది నెలల కాలంలోనే దాదాపు రూ.300 కోట్ల కు పైగా వ్యయంతో సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ప్రతి డివిజన్లో రోడ్లు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి చేశామని, అనేక చోట్ల శంకుస్థాపనలు నిర్వహించి, ప్రతి వారం ఏదో ఒక డివిజన్లో కొత్త పనులకు శ్రీకారం చుడుతున్నామని, సెంట్రల్ అత్యంత కీలకమైన రైల్వే ఓవర్ బ్రిడ్జులు (రూబీ), రైల్వే అండర్ బ్రిడ్జులు (రూబీ) నిర్మాణంపై కూడా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అన్ని అభివృద్ధి పనులను ఏకకాలంలో పూర్తి చేసి, నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపడే మా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని, భవిష్యత్తులో కూడా ఈ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్స్ బోర్డు చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు,,క్లస్టర్ ఇంచార్జ్ ఘంటా కృష్ణమోహన్, కార్పొరేటర్ జానారెడ్డి, డివిజన్ అధ్యక్షులు లక్కం రాజు శ్రీనివాస్ రాజు, ప్రధాన కార్యదర్శి భద్రం, ఇంచార్జ్ కర్ణం వెంకటరమణ,మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గరిమెళ్ళ నాగమణి, గొట్టుముక్కల వెంకీ, సెంట్రల్ నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు గరిమెళ్ళ చిన్న, జనసేన సాయి, అనురాధ, చౌదరి సూర్యనారాయణ, లక్కి శెట్టి కనకారావు, కుమారి, సరోజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన పశ్చిమ ఎమ్మెల్యే

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, వివిద శాఖల అధికారులు..**



**విజయవాడ కలెక్టరేట్ డిసెంబర్ 20( మనం న్యూస్):** 18 నెలల కూటమి పాలన లో జరిగిన అభివృద్ధి, జరగాల్సిన పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి కలెక్టర్ గారి చొరవ తో పశ్చిమ నియోజకవర్గం పై పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించాము.దుర్గగుడి, నగరపాలక సంస్థ , పోలీస్, రెవిన్యూ తో పాటు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించాము. ఇకపై ప్రతి 45 రోజులకు ఒకసారి అన్ని అంశాల సమీక్ష ద్వారా అభివృద్ధి పనుల్లో పురోగతి ను. మానిటరింగ్ చేస్తాము.ఎన్నికల హామీల్లో కొన్నింటిని పూర్తి చేశాము. కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నాయి అన్నీ పనులనను చేయడానికి వివిధ శాఖలమధ్య సమన్వయం అవసరం ఉంది.వెస్ట్ ను బెస్ట్ ను చేసేందుకు రూట్ మ్యాప్ ను రూపొందించాము అందుకు అనుగుణంగా అధికారులను పూర్తి స్థాయిలో ఇన్ వాల్వ్ చేసి పనులను పూర్తి చేస్తాం..సీయం చంద్రబాబు రూపొందించిన నియోజకవర్గ స్థాయి విజన్ డవలప్ మెంట్ టీమ్ ను స్థానిక ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసి ప్రజల సమస్యలను పరిష్కారానికి క్రిషి చేస్తాము.. భవిష్యత్ లో నియోజకవర్గం అభివృద్ధికి ప్రతి అధికారి బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించాము. కొన్ని పనులు ప్రభుత్వం నుంచి అనుమతులు , పొందినా నిధుల కొరత వల్ల ఆలస్యం జరుగుతోంది. సీఎస్సార్ నిధుల ద్వారా కొన్ని పనులను సొంతగా చేశాము. అవసరమైతే మరి కొన్ని సంస్థల నుంచి నిధులను కేటాయింప చేసి నియోజకవర్గం అభివృద్ధికి క్రిషి చేస్తాను. అన్నారు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

## ఏపీ ఉర్దూ అకాడమీ స్వ ర్ణోత్స వం వ్యా స రచన పోటీల విజేతలకు బహుమతి ప్ర దానోత్స వం చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 25 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ 50 సంవత్సరాల స్వ ర్ణోత్సవ వేడుకల సందర్భం గాసురూర్-ఎ-ఉర్దూ మహోత్సవం పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఏపీ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వ్యా స రచన పోటీలు నిర్వహించారు. ప్రజాస్వా మ్య విలువలు, భాషా సమానత్వా నికి దివంగత మాజీ ప్రధాని .అటల్ బిహారీ వాజ్ పేయి చేసిన సేవలు. అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసే కార్యక్రమం ఈ రోజు ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుఖ్ షుబ్లీ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ జిల్లాలో ప్రతిభ కనబర్చిన విజేతలకు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రశంశా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ అభివృద్ధి కి క్రిషి చేయాలని సూచించారు. అకాడమీ అబివృద్ధికి అవసమరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని సుజనా హామీ ఇచ్చారు. ఉర్దూ అకాడమీ కి సంబందించిన లైబ్రరీ ఏర్పాటుకు సహకరించాలని చైర్మన్ ఫారుఖ్ షుబ్లీ తో పాటు సభ్యులు ఎమ్మెల్యేను అభ్యర్ధించారు. అధికారులతో మాట్లాడి లైబ్రరీ ఏర్పాటుకు సహకరిస్తానని సుజనా చౌదరి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్. ఫారూఖ్ షుబ్లీ ఎమ్మెల్యే సుజనా ను సత్కరించారు..కార్యక్రమంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఉర్దూ అకాడమీ సభ్యులు , మదరసా విద్యార్థులు పాల్గొన్నారు..

# జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**కార్యక్రమాల్లో పాల్గొని ప్రాంగణాన్ని శుభ్రం చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట డిసెంబర్ 20 మనం న్యూస్:** పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ప్రధాని నరేంద్ర మోడీలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కోరారు.స్వర్ణాంధ్ర - 2047 సంకల్పంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జగ్గయ్యపేట పట్టణంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని యార్డు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం తమ తమ గ్రామాలు, వార్డుల్లో తప్పనిసరిగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమంగా పరిమితమవ్వకూడదని, పరిశుభ్రత మన నిత్యజీవితంలో భాగ మవ్వాలని తెలిపారు. స్వచ్ఛత కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జగ్గయ్యపేట సొసైటీచైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, యార్డ్ కార్యదర్శి భాస్కరరావు,కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గుత్తికొండ శ్రీనివాసరావు, గుంజ నరసయ్య, సయ్యద్ భాష, నందమూరి శ్రీనివాసరావు, కొ్రకూటి వెంకటేశ్వర్లు, మల్లెల కొండయ్య, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేవల్లో వేగం పారదర్శకత తీసుకురావటమే కూటమి ప్రభుత్వా లక్ష్యం



**అంగన్వాడీ సేవలను విస్తృతం చేసేందుకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ.**

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

**జగ్గయ్యపేట డిసెంబర్ 20 మనం న్యూస్ :** సేవల్లో వేగం పారదర్శకత తీసుకురావటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అంగన్వాడి సేవలను మరింత విస్తృతం చేసేందుకే స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం అందిస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.నియోజకవర్గంలో 278 మందికి స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అందజేశారు. శనివారం పట్టణంలోని ఉక్కు కళ వేదిక లో జరిగిన కార్యక్రమంలోగర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఆ లక్ష్యంతోనే అంగన్వాడీ వ్యవస్థలో స్మార్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టి నట్లు వివరించారు.జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న 278 మంది ఐసీడీఎస్ సిబ్బందికి ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను అందజేస్తోందని తెలిపారు. శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళా వేదిక నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తాతయ్య ఐసీడీఎస్ సిబ్బందికి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూసేవల్లో వేగం, పారదర్శకత తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు అందించడం ద్వారా పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని అన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అందించిన 4జీ స్మార్ట్ ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో, ఈసారి 5జీ నెట్వర్కు అనుకూలంగా ఉన్న అధునాతన స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నామని వివరించారు. అంగన్వాడీ కార్యకర్తల జీతాన్ని రూ.11,500లకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఎమ్మెల్యే రాజగోపాల్ పేర్కొన్నారు. అలాగే మినీ అంగన్వాడీలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా మార్చిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, పోచంపల్లి సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, గౌరవరం సొసైటీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, తక్కెళ్ళపాడు సర్పంచ్ కస్తుర్తి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వరరావు, అంగన్వాడీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న సిపిఐ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి




**జగ్గయ్యపేట డిసెంబర్ 20 మనం న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ )నూరు వసంతాల ముగింపు వార్షికోత్సవాల సందర్భంగా ఈనెల 22వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ, పట్టణ సమితిల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. శనివారం స్థానిక కోదాడ రోడ్డులో ఉన్న పిల్లలమర్రి భవన్లో నియోజకవర్గ స్థాయి సమితి సమావేశం పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల ఉద్యమస్ఫూర్తితో రాజ్యాంగం, ప్రజా స్వామ్యం,లౌకికవాదం పరిరక్షణ కోసం దృఢ సంకల్పంతో పునర్ అంకితం అవుదామని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి చరిత్రను మననం చేసుకుంటూ, ఉద్యమాలకు శ్రీకారం చుట్టి రాజకీయ ఉనికిని బలోపేతం చేసే విధంగా ఒక ప్రణాళికను రూపొందించుకుందామని అన్నారు. 22వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఈ బైక్ ర్యాలీ డిపో సెంటర్ లో ఉన్న సిపిఐ కార్యాలయం వద్ద నుండి బయలుదేరుతుందని తెలిపారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్ డిసెంబర్ 20 మనం న్యూస్:** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత సానికొమ్ము ప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, గద్దల ధనలక్ష్మి, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# లీ హెల్త్ డొమైన్,లీ ఫార్మా అధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**ప్రతి వ్యక్తి నాణ్యమైన ఆహారం తీసుకోవాలి.**

**ఆరోగ్యమైన జీవన శైలిపై దృష్టి పెట్టాలి.**

**ఎముకల పటిష్టంపై శ్రద్ద తీసుకోవాలి**

**లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి.**

**గాంధీనగర్ డిసెంబర్ 20 మనం న్యూస్:** లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా లిమిటెడ్, జేసీఐ ఇచ్ఛాపురం సహకారంతో శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురంలో సంయుక్తంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో, ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, చేతి పట్టు బలం, శరీర కూర్పు, ఎముకల ఖనిజ సాంద్రత, డాక్టర్ కన్సల్టేషన్ మరియు పోషకాహార నిపుణుల కన్సల్టేషన్ వంటివి నిర్వహించారు. డాక్టర్లు మరియు పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి వైద్య సలహాలు మరియు పోషకాహార మార్గదర్శకాలను అందించారు. ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలా రాణి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు,ఎముకల గట్టిదనాన్నికి ప్రత్యేక శ్రద్ద వహించాలని అన్నారు. ఈ కార్యక్రంలో క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని , జయలక్ష్మి , డాక్టర్ ఆర్థోపెడిక్ వెచా సంతోష్ , పోషకాహార నిపుణురాలు మాధురి, జి.ఎన్.ఎం భాగ్యలత మరియు లీ ఫార్మా బృందం పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్రం దొండపాడు లో వార్డ్ మెంబరులు గా వైసిపి అభ్యర్థుల విజయం

**గెలుపొందిన వైసీపీ అభ్యర్థులను అభినందించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**




**జగ్గయ్యపేట డిసెంబర్ 20 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం, హుజూర్ నగర్ నియోజకవర్గం, చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో ఇటీవల కాలంలో నిర్వహించిన పంచాయితీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్యానల్ పై నిలబడి వార్డ్ మెంబర్లు గా గెలుపొందిన 1 వ వార్డ్ మెంబర్ గోపిరెడ్డి - శ్రీలక్ష్మి దినపు రెడ్డి , 10 వార్డు మెంబర్ పంట రామలింగారెడ్డి ని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అభినందించి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నపురెడ్డి లింగారెడ్డి, దారెడ్డి నరసింహారెడ్డి, చింతకుంట్ల కైలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గ్రామాల నుండి పాడి రైతులు లాభసాటిపాడి పశువుల పెంపకంపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం



**తిరువూరు, డిసెంబర్ :20మనం న్యూస్:** మునకుళ్ళగ్రామంలో పశు సంవర్ధక శాఖ తరపున విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర రావు,డాక్టర్ సునంద, అసిస్టెంట్ డైరెక్టర్ మరియు డాక్టర్ టి శ్వేత డాక్టర్ డి అభిలాష్. ఎల్ ఓ మిర్యాల గోపాలకృష్ణ పాడి రైతులు ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల నుంచి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో పాడి గేదెల్లో పెంపకంపై మెలకువలు పాడి గేదలు ఎంపిక మరియు పాలు పెరగడానికి మరియు వెన్న శాతం పెంచడానికి దానా మరియు పశుగ్రాసం ఏవిధంగా వాడాలి.అదేవిధంగా సంక్షేమ పథకాలు గురించి కార్యక్రమంలో చెప్పడం జరిగింది.

## డొంకరోడ్డు నేల స్థిరీకరణ పైలెట్ ప్రాజెక్ట్ పనుల పరిశీలన



**ఉయ్యూరు, డిసెంబరు 20 (మనం న్యూస్):** పెదఓగిరాల - బొడ్డపాడు డొంకరోడ్డులో నేల స్థిరీకరణ పెలెట్ ప్రాజెక్ట్ ప్రక్రియ ప నులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ ఇన్చీఫ్ బాలునాయక్ ఇతర ఇంజ నీర్ల బృందం శనివారం పరిశీలించారు. డొంకరోడ్డును ఇసుక, సున్నం, మట్టి ఇతర ప దార్థాల మిశ్రమంతో నేల స్థిరీకరణ చేసి రోడ్డు అభివృద్ధి చేసే ప్రక్రియతో మొదటి సారి గా ఈరోడ్డులో ప్రారంభించిన సందర్భంగా ఇంజీరింగ్ ఇన్ చీఫ్ తో పాటు ఎస్ఈ రమ ణారావు, ఈఈ జనార్ధన, క్వాలిటీ కంట్రోల్ ఈఈ దుర్గాభవాని, డీఈఈలు శ్రీనివాసరా వు, రాజశేఖరెడ్డి, మోజెస్, జూనియర్ ఇంజనీర్లు తదితరులు పరిశీలించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి వ్యక్తిగత సమాచారం బహిరంగపరచకండి




### డిసిపి లక్ష్మీనారాయణ

**జగ్గయ్యపేట డిసెంబర్ 20 మనం న్యూస్:** అనుమానాస్పద కాల్చుకు స్పందించవద్దని వ్యక్తిగత సమాచారం ఎవరికి ఇవ్వవద్దని రూరల్ డిసిపి బి లక్ష్మీనారాయణ అన్నారు. జగ్గయ్యపేటలో గ్రామ సభ - ప్రజలకు సైబర్ ఫ్రాడ్స్, రోడ్డు ప్రమాదాలు, గుడ్ టచ్-బ్యాడ్ ట్చ అవగాహన కార్యక్రమం జగ్గయ్యపేట పట్టణంలోని బి కన్వెన్షన్ హాల్లో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ (రూరల్) బి.లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని సైబర్ నేరాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలోజగ్గయ్యపేట సీఐ పి.వెంకటేశ్వర్లు , ఎస్ఐ జి.రాజు, ఎస్ఐ-2 శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో డిసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజలకు సైబర్ నేరాలు, ముఖ్యంగా ఓటీపీ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ మోసాలు గురించి అవగాహన కల్పించారు. ఎలాంటి అనుమానాస్పద కాల్స్కు స్పందించకుండా, వ్యక్తిగత సమాచారం ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణపై మాట్లాడుతూ, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. పిల్లలు మరియు మహిళల భద్రత దృష్ట్యా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అంశంపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పోలీస్ శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

## సెమీ క్రిస్మస్ లో పాల్గొన్న లంక లితీష్

**మైలవరం డిసెంబర్ 20 మనం న్యూస్:** స్థానిక పొందుగల రోడ్డు లో గల దైవ కృప సన్నిధి చర్చి నందు నిర్వహించిన సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, క్యాండిల్ సర్వీస్ నిర్వహించిన, తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యేసుక్రీస్తు యొక్క త్యాగాన్ని, ఆయన మార్గాన్ని, ఆదర్శంగా తీసుకోవాలని, ఆ ప్రభు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిచారు.




## పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రత, భావితరాల భవిష్యత్తే లక్ష్యం

### స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రతినెల మూడో శనివారం ప్రజల భాగస్వామ్యంతో సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు



**విజయవాడ సెంట్రల్ డిసెంబర్ 20( మనం న్యూస్ )**స్వచ్ఛ సర్వేక్షన్లో ఎల్లప్పుడూ ముందంజలో నిలపాలి సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటించి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే బోండా ఉమా పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి సెంట్రల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి బొండా ఉమా సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని 61వ డివిజన్ శాంతినగర్లోని శారదా విద్యాలయం పాఠశాల ఆవరణలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని సెంట్రల్ నియోజకవర్గంలో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని, 2024 సంవత్సరంలో విజయవాడకు గార్బేజ్ ఫ్రీ సిటీగా 7వ స్టార్ రేటింగ్ రావడం గర్వకారణమని, ఆ గుర్తింపును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విజయవాడను ఎల్లప్పుడూ స్వచ్ఛ సర్వేక్షన్లో ముందంజలో నిలబెట్టేందుకు విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.శుభ్రతను ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా భావించి, వర్షాకాలంలో పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలని, అదేవిధంగా ప్రజలు తడి-పొడి చెత్తను వేరు వేరు గా సేకరించి, చెత్తను కాలువలు, డ్రైనేజీల్లో వేయకుండా మున్సిపల్ కార్పొరేషన్ అందించిన చెత్త డబ్బాల్లోనే వేయాలని,పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్షణ అని విద్యార్థులు, ప్రజలకు వివరించారు..ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్లాస్టిక్ రహిత నగరంగా విజయవాడను తీర్చిదిద్దేందుకు అధికారుల సహకారంతో ముందుకు రావాలని అని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, ఒక క్రమబద్ధమైన విధానంలో సేకరిస్తు, తడి చెత్త, పొడి చెత్త, నీటి చెత్తకు వేర్వేరుగా సేకరించి, ఆ చెత్తను ఒక పద్ధతి ప్రకారం సేకరించి, మళ్లీ అదే విధానంలో పునర్వినియోగం చేస్తు చెత్త నుంచి సంపద సృష్టించడం జరుగుతుంది అని, ఇది పదేళ్ల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన ఆలోచన అని, అప్పుడు చెత్త నుంచి సంపద ఏంటి? అని అపహాస్యం చేశారు.కానీ నేడు, లేటెస్ట్ టెక్నాలజీతో చెత్త నుంచి విద్యుత్తు తయారుచేస్తు చైనా, జపాన్, జర్మనీ వంటి దేశాల్లో వాటిని అధ్యయనం చేసి, మన దేశంలో ఢిల్లీ జిందాల్ ప్లాంట్ను పరిశీలించి, అక్కడి ప్రతినిధులను ఇక్కడికి పిలిపించి,గుంటూరు సమీపంలో భూమి, సబ్సిడీలు, ఇన్సెంటివ్స్ అందించి ప్లాంట్ ఏర్పాటు చేసి,విజయవాడ - గుంటూరు ప్రాంతాల నుంచి రోజుకు దాదాపు 1300 టన్నుల చెత్త విద్యుత్తుగా మారుతోంది అని,ఇదే చెత్త నుంచి సంపద సృష్టించడం అంటే గతంలో విజయవాడలో చెత్త సేకరణ అంటే పెద్ద సమస్య, ఎక్కడ వేయాలో తెలియని పరిస్థితి..ఇప్పుడు, అదే చెత్తతో కరెంట్ తయారై ప్రజలకు ఉపయోగపడుతోంది, విద్యుత్తు, ఇంకా ఎన్నో రూపాల్లో చెత్తను వినియోగిస్తున్నాం,దీంతో అంటువ్యాధులు రాకుండా, జ్వరాలు తగ్గుతూ, ప్రజారోగ్యం మెరుగుపడుతోంది, విజయవాడ నగరంలోచెత్త సేకరణ కోసం 200 వ్యాన్లు ఏర్పాటు చేసి, ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, కమిషనర్, ప్రజాప్రతినిధులు, ప్రజలు -అందరూ కలిసి చేసిన కృషి, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకునేలా ముందుకు వెళ్తున్నాం, ఈ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం భవిష్యత్తులో కూడా అవిరామంగా కొనసాగిస్తూ, ప్రతి ఇంటికి అవగాహన కలిగేలా, రోడ్లపై చెత్త లేకుండా, పబ్లిక్ టాయిలెటింగ్ పూర్తిగా నిర్మూలించి, శుభ్రమైన, పరిశుభ్రమైన వాతావరణమే లక్ష్యంగా ముందుకు సాగుతాం అని తెలియజేసారు...ఈ కార్యక్రమం లో:- కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి, డివిజన్ అధ్యక్షులు ఆకుల సూర్య ప్రకాష్, సెక్రటరీ పోలిశెట్టి అమ్మా రావు, ఇంచార్జ్ దాసరి దుర్గారావు (పెప్సీ ), సెంట్రల్ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, క్లస్టర్ దాసరి కనకరావు, ఉమ్మడి వెంకట్రావు, చింతల దుర్గాప్రసాద్, అన్నా బత్తుల శ్రీనివాస్, దొడ్డి చింతల పని కుమార్, వలివేటి శ్రీను, , రమణయ్య తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా కేఎల్ యూనివర్సిటీ సిల్వర్ జూబిలీ వేడుకలు



**అమరావతి ,డిసెంబర్ 20 (మనం న్యూస్):** కెఎల్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత మళ్లీ కలుసుకున్నారు. కెఎల్ పూర్వ విద్యార్థుల విబాగం అద్వర్యంలో సిల్వర్ జూబిలీ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ప్రముఖులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. విశ్వవిద్యాలయం గత 25 ఏళ్లలో సాధించిన విజయాలను, పరిశోధనలో, ఆవిష్కరణల్లో సాధించిన ప్రగతిని ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం భవిష్యత్ లక్ష్యాలను, అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంపొందించే ప్రణాళికలను తెలిపారు. కేఎల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ ఈ 25 ఏళ్ల ప్రయాణం తమ విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, పరిశ్రమల భాగస్వామ్యంతో అంతకంతకు అభివృద్ధి సాదించామన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ వేడుకలో భాగంగా పూర్వ విద్యార్థుల సమావేశం, సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించారు. గత 25 ఏళ్లలో విశ్వవిద్యాలయం క్రితం పట్టభద్రులైన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని, కెఎల్ యూనివర్సిటీ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. కెఎల్ పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.శ్రీకావ్య మాట్లాడుతూ గత 25 ఏళ్లలో కెఎల్ యూనివర్సిటీ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంపొందించిందన్నారు. పరిశోధన, ఆవిష్కరణ, పరిశ్రమలతో భాగస్వామ్యం, విద్యార్థుల స్టార్టప్ల వంటి రంగాల్లో విశిష్టమైన విజయాలు సాధించిందన్నారు. అనేక మంది విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థాయి ఉద్యోగాలు, పరిశోధన అవకాశాలు పొందారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విసి డాక్టర్ జి.పార్ధసారదివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బా రావు, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఎఫ్ ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె. సిహెచ్.శ్రీకావ్య, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎస్.ఈ.బి ఇటుకల తయారీ ద్వారా మహిళలకు స్థిర ఆదాయం



**విజయవాడ తూర్పు, డిసెంబర్ 20 (మనం న్యూస్)** పర్యావరణానికి హాని కలగకుండా తయారు చేసే (కంప్రెస్డ్, స్టెబిలైజ్డ్, ఎర్త్ బ్రిక్స్) సి.ఎస్.ఈ.బి ఇటుకలకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా వుంది. ఈఇటుకల తయారీ మహిళలకు మంచి ఉపాధి అవకాశంగా మారుతుందని,. తక్కువ పెట్టుబడితో చిన్న స్థాయి యూనిట్లుగా ప్రారంభిస్తే స్థిరమైన ఆదాయం పొంది మంచి లాభాలు సాధించవచ్చునని ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్ సారధ్యంలో కేశినేని ఫౌండేషన్ మరియు ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 18 నుంచి 20 వరకు మూడు రోజుల పాటు జరిగిన (కంప్రెస్డ్, స్టెబిలైజ్డ్, ఎర్త్ బ్రిక్స్) ఇటుకల తయారీపై శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్రిక్స్ తయారీ లో శిక్షణ పూర్తి చేసిన ఎన్.టి.ఆర్ జిల్లా ఎస్.హెచ్.జి కి చెందిన 35 మంది మహిళలకు కేశినేని జానకి లక్ష్మీ సర్టిఫికెట్స్ అందజేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ (సి.ఐ.ఎ.టి.ఎస్.జె -హెడ్) డాక్టర్ సి.కత్తిరేషన్, అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రమేష్ శక్తివేల్ , ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, కన్సల్టెంట్ బి.ఎన్.మణి, ఎన్టీఆర్ జిల్లా రూరల్ ఎన్.ఐ.ఆర్.డి కో- ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మలతో పాటు కేశినేని ఫౌండేషన్ సిబ్బంది, ఎన్.ఐ.ఆర్.డి సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గ్రీన్హౌస్ ఎఫెక్ట్ తగ్గించి నెట్ కార్బన్ జీరో చేయటమే లక్ష్యం




**నాలుగో ఏడాది కూడా ఇంధన పరిరక్షణలో జాతీయ స్థాయిలో మొదటి స్థానం.**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ చైర్మన్ కె. విజయానంద్.**

**విజయవాడ తూర్పు, డిసెంబర్ 20 (మనం న్యూస్):** కర్బన రహితంగా రాష్ట్రాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎమ్) చైర్మన్ కె. విజయానంద్ అన్నారు. స్థానిక వివంతా హోటల్ లో శనివారం జాతీయ ఇంధన వారోత్సవాల ముగింపు సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2025 స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవారడ్స్ ప్రధానోత్సవం జరిగింది. ఇంధన పొదుపు గురించి షార్ట్ వీడియోల పోటీలలో అత్యంత ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎమ్) చైర్మన్ కె. విజయానంద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇంధన పరిరక్షణలో గత నాలుగేళ్లుగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తోందని, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశిస్తున్నామన్నారు. 2015 లో హుదూద్ తుపాను తర్వాత వైజాగ్ నగరంలోని స్ట్రీట్ లైట్లన్నింటినీ ఎల్ఈడీ లైట్లుగా మార్చామని దీనివల్ల దాదాపు 45% వరకు ఇంధన పొదుపు సాధ్యమైందన్నారు. భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 కోట్లకు పైగా ఇళ్లలో ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేశామని, దీనివల్ల 30శాతం విద్యుత్ ఆదా అయిందన్నారు. ఫ్రిక్షన్ లేని ఎనర్జీ ఎఫిషియంట్ అగ్రికల్చర్ మోటార్లను ప్రవేశపెట్టడం ద్వారా వ్యవసాయ రంగంలో ఇంధన పొదుపు ను ప్రోత్సహించామన్నారు. ఇండస్ట్రీలలో 'పెర్ఫార్మెన్స్ అచీవ్ అండ్ ట్రేడ్' స్కీమ్ను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. మున్సిపల్ యాక్ట్ లో మార్పులు చేసి, కొత్త భవనాలకు ప్లాన్ సాంక్షన్ కావాలంటే తప్పనిసరిగా ఎనర్జీ ఎఫిషియంట్ ఎక్విప్మెంట్ వాడాలనే నిబంధనను తీసుకువచ్చామని, ఇప్పటికే దాదాపు 2000 నుండి 3000 భవనాలను గ్రీన్ బిల్డింగ్స్ గా గుర్తించామన్నారు. రాష్ట్రంలో గ్రీన్హౌస్ ఎఫెక్ట్ తగ్గించి నెట్ కార్బన్ జీరో చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యంలో భాగంగా రాష్ట్రాన్ని కర్బన రహితంగా నెట్ జీరో కార్బన్ గా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. విద్యుత్ ను ఆదా చేసేందుకు రెండు జిల్లాల్లో వీధి లైట్లను రిమోట్ సహాయంతో ఎప్పుడైనా ఆన్ మరియు ఆఫ్ చేసే సౌకర్యం ప్రారంభించామని త్వరలో అన్ని జిల్లాలకు విస్తరించి ఇంధనాన్ని ఆదా చేద్దాం మని చైర్మన్ పి పుల్లారెడ్డి తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ఇండస్ట్రీస్, సిమెంట్, ఫార్మా, బిల్డింగ్స్ కేటగిరీ, హోటల్స్ కేటగిరి, ఆర్టీసీ డిపోలు, బస్టాండ్ లు, ఇనిస్టిట్యూషన్ కేటగిరీలలో అవార్డులు, స్కూల్ పిల్లలకు షార్ట్ వీడియో కాంపిటిషేన్స్ లో కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి కింద రూ. 20,000, రెండో బహుమతి రూ. 10,000, మూడో బహుమతి గా రూ. 5,000 అందించారు.

# జనవరి 1 నుండి ఫిబ్రవరి నెలాఖరిలోగా వార్షిక జీవన ప్రమాణ ధృవీకరణ పత్రాన్ని (లైఫ్ సర్టిఫికెట్స్) సమర్పించాలి



**డివిజనల్, ఉప ఖజానా కార్యాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు....**

**జిల్లా ఖజానా,లెక్కలఅధికారి ఏ. రవి ...**

**విజయవాడ కలెక్టరేట్, డిసెంబర్ 20 (మనం న్యూస్):** పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు వార్షిక జీవన ప్రమాణ ధృవీకరణ పత్రాన్ని ఫైనాన్స్ డిపార్టెంట్, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 01 నుండి ఫిభవరి నెలాఖరులోగా సమర్పించాలని జిల్లా ఖజానా లెక్కల అధికారి ఏ. రవి ఒక ప్రకటనలో తెలిపారు. పింఛనుదారులు తమ యొక్కవార్షిక జీవన ప్రమాణ ధృవీకరణ పత్రాన్ని 'జీవనప్రమాణ్' పోర్టల్ ద్వారా కానీ, పింఛనర్ల యొక్క వక్తిగత సి ఎఫ్ ఎమ్ ఎస్ లాగిన్ ద్వారా కానీ, లేదా ఎదైనా ఖజానా కారాలయములో కానీ సమరించ వచ్చునన్నారు. ఇందుకు పెన్షనర్ల యొక్కఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ (ఓటీపీ కొరకు), పి పి ఒ నెంబర్, బాంకు అకౌంట్ నంబర్లు సరిచూసుకోవలసి ఉంటుందన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని యెడల ఏప్రిల్ నెల ఒకటవ తేదీన ఇచ్చే మార్చి నెల పెన్షన్ నిలిపివేయపడుతుందని ఈ విషయాన్ని పెన్షనర్లు గమనించాలన్నారు. ఈ నేపథంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో డివిజినల్ ఖజానా కార్యాలయం, విజయవాడ (తూర్పు)నందు ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంచామన్నారు. అదే విధంగా ఉప ఖజానా కార్యాలయాలైన నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల, మైలవరం, తిరువూరు, విస్సన్నపేటలో అందుబాటులో ఉంచామన్నారు. ఉప ఖజానా కార్యాలయాలలో కూడా పింఛనుదారులు తమ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించవచ్చునన్నారు. ఏమైనా సందేహాలు ఉన్న యెడల సంబంధిత ఖజానా కార్యాలయాల అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవచ్చునని విజ్ఞప్తి చేస్తూ జిల్లా ఖజానా లెక్కల అధికారి ఏ. రవి ఆ ప్రకటనలో తెలిపారు.



# రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియామకం

**మచిలీపట్నం,డిసెంబర్ 20,మనం న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఎస్పి మోర్చా కమిటీని నియమించడం జరిగింది. రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు పింగళి రాజారావు అనుంగ శిష్యులుగా పేరుపొందిన కృష్ణాజిల్లా బిజెపి సీనియర్ నాయకులు చలమచర్ల పద్మరాజును రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను బిజెపి పార్టీ జారీ చేసింది. వివిధ విభాగాలలో పని చేస్తూ అందరి మనిషిగా పేరుపొందిన సేవ మూర్తి కి పదవి దక్కడం పట్ల ఎస్టి బీసీ మైనారిటీ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. మచిలీపట్నంలో బిజెపి నాయకులు కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పుష్పగుచ్చాలు అందించారు. గిరిజన తెగల ప్రజల మనిషిగా పేరుపొందిన పద్మరాజు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయడంలో ప్రధాన భూమిక పోషించడం జరిగిందని తెలిపారు.

# పారిశ్రామిక పథకాలపై అవగాహన పెంపొందించండి

**ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తితో అడుగులేయాలి**




**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ కలెక్టరేట్, డిసెంబర్ 20 (మనం న్యూస్):** వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తితో అందుబాటులో ఉన్న పారిశ్రామిక పథకాలు, కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకునేలా అవగాహన పెంపొందించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు, చేయిపట్టి నడిపించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలతో పాటు పీఎంఈజీపీ, పారిశ్రామిక అభివృద్ధి విధానం (2024-29), పీఎం విశ్వకర్మ యోజన, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆర్టీఐహెచ్ తదితరాలపై రూపొందించిన ప్రచార సామగ్రిని పరిశీలించారు. ఇగ్నైట్ సెల్లో ప్రదర్శించిన నాలుగు ఎంఎస్ఎంఈల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శనికత, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లాను పారిశ్రామిక హబ్గా తీర్చిదిద్దేందుకు అమలుచేస్తున్న కార్యక్రమాల్లో నిరంతర ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక రంగానికి సంబంధించి కీలక ప్రగతి సూచికల్లో (కేపీఐ) అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, ఏడీ ఎస్.బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా పాటించాలి




**కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.**

**మచిలీపట్నం, డిసెంబర్ 20 (మనం న్యూస్):** శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టరేట్లో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు కార్యాలయపు సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాలు, ఎండిపోయిన ఆకులను, విరిగిపోయి పడిపోయిన చెట్టు కొమ్మలను తొలగించి మునిసిపల్ ట్రాక్టర్లకు ఎక్కించారు.

ప్రతి శనివారం మాదిరిగానే ఈసారి కూడా జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి సిబ్బందితో కలిసి కలెక్టరేట్కు సైకిల్ పై వచ్చి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది కూడా సైకిల్ పై రావడం చెప్పుకోదగ్గ విశేషం. ఈసారి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ ని నడిపి అందరిని ఆశ్చర్య చకితులను చేశారు. కలెక్టరేట్ లో ఎటువంటి మోటారు వాహనాలను అనుమతించకపోవడంతో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కాలినడకన గాని, సైకిల్ పై గాని కార్యాలయం లోపలికి రావడం జరిగింది. నగరాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న మునిసిపల్ పారిశుధ్య సిబ్బందిని అధికారులు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది అందరూ అభినందించారు. అనంతరం డిఆర్ఓ అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 10 సూత్రాలలో భాగంగా ఆరోగ్య సూత్రమైన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలాగా తీసుకొని జిల్లాలో పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామన్నారు. ప్రతినెల 3 వ శనివారం పెద్ద స్థాయిలో అందరము స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కలెక్టరేట్లో ప్రతి శనివారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు అందరితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ నెల పర్యావరణ రంగంలో అవకాశాలు అనే ఇతివృత్తంతో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. మన పరిసరాల లో ఉన్న అవకాశాలను వాడుకుంటూ దాన్నుంచి పర్యావరణాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలన్నదే ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లా డెల్టా ప్రాంతం అయినందున గుర్రపు డెక్క చాలా ఎక్కువగా ఉందన్నారు. ఇదివరకే సర్క్యులర్ క్లస్టర్ ఎకానమీలో భాగంగా గుర్రపుడెక్కతో వివిధ రకాల అల్లికలతో చాలా అందమైన ఆకృతులను తయారు చేయడానికి స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చామన్నారు. అది విజయవంతంగా నడుస్తోందన్నారు. దాన్ని ఇటీవల జరిగిన పార్ట్నర్షిప్ సమ్మిట్ లో ప్రదర్శనకు ఉంచగా సరఫరా చేయమని పెద్ద ఎత్తున ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఒకవైపు గ్రామీణ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం, మరొకవైపు చెత్త నుంచి సంపదను సృష్టించడం చేస్తున్నామన్నారు. మరలా వాటిని సేకరించి శుభ్రం చేసి తిరిగి శుద్ధ జలాన్ని అందరికీ అందజేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో కలెక్టరేట్లోకి ఎక్కడ కూడా ఒక్క ప్లాస్టిక్ సీసా కూడా అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు,జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, వయోజన విద్య ఏడి బేగ్, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర కుమార్, సమాచార శాఖ డిడి యమ్. వెంకటేశ్వర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి ,జిల్లా ఖజానా అధికారి రవికుమార్, కలెక్టరేట్ ఏవో రాధిక, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది మున్సిపల్ కార్యాలయ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ అన్నదానానికి పథకానికి విరాళం

**విజయవాడ ఇంద్రకీలాద్రి డిసెంబర్ 20 (మనం న్యూస్ )**శ్రీ అమ్మవారికి నిత్యం ఉచిత ప్రసాదం నిమిత్తంవిజయవాడ , మధుర నగర్ వాస్తవ్యులు శ్రీ డి శ్రీనివాస ప్రసాద్ కుటుంబ సభ్యులు ఉచిత ప్రసాద వితరణ నిమిత్తం 1,00,000 ల చెక్కును ఆలయ అధికారు లను కలిసి విరాళంగా అందజేశారు.




# బిజెపి, కూటమి నాయకుల్లో ఇంకా గాడ్సే రక్తం ప్రవహిస్తుంది

**వైసీపీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డి కామెంట్స్**

**విజయవాడ సెంట్రల్, డిసెంబర్ 20 ( మనం న్యూస్):** దేశవ్యాప్తంగా సంచలనం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని వైసీపీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న వాటిని తొలగించడం దుర్మార్గని విమరశించారు. వికసిత్ భారత్ జి రామ్ జి అనే పేరు పెట్టడం దారుణమన్నారు. బిజెపి కూటమి ప్రభుత్వం గాంధీకి ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. బిజెపి, కూటమి నాయకుల్లో ఇంకా గాడ్సే రక్తం ప్రవహిస్తుందన్నారు. గ్రామీణ ఉపాధి హక్కు అనే పేరు కూడా తొలగించడం సిగ్గుచేటన్నారు. కార్మిక వర్గాలపై కూటమి ప్రభుత్వం సిగ్గుమాలిన పనులు చేస్తుందన్నారు. కార్మిక చట్టాల్ని కూటమి ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. వైసీపీ ఎంపీలు పార్లమెంట్లో ఈ విధానం పై తప్పుని తెలిపారు. టిడిపి ఎంపీలు పేదల పక్షాన లేరన్నారు. ప్రతివారం జోలె పట్టుకొని చంద్రబాబు ఢిల్లీ వెళ్లి వందల కోట్లు తెచ్చుకుంటున్నాడన్నారు. చంద్రబాబు గ్రామీణ ఉపాధి పథకం గురించి ఎందుకు చర్చించడం లేదన్నారు. కార్మిక వర్గాల జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడితే ఆ బాధ్యత కుటమీ ప్రభుత్వనీదేనన్నారు. గ్రామీణ ఉపాధి పథకం తీసివేస్తే.... వారికి నిరుద్యోగ భృతి ఇస్తావా అని ప్రశ్నించారు. తమ హక్కులను కాల రాస్తే తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. శివరాం చౌహాన్ ఎన్ని కేసులు పెట్టారు.. ఎన్ని బయటపెట్టారు ? చెప్పాలన్నారు. పేదవారికి ఇచ్చే డబ్బులు ఎక్కడ అన్యాయం జరిగిందో చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడుదొంగ లాగా తయారయి 12 గంటల పని విధానం తీసుకొస్తున్నారని మండిపడ్డారు. కార్మికులందరికీ వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అండగా ఉంటుందన్నారు.



# బలమైన కుటుంబ వ్యవస్థ ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి.**




**పెడన: డిసెంబరు 20, మనం న్యూస్:** ఆరోగ్యకరమైన కుటుంబ సంబంధాలు సామాజిక స్థిరత్వానికి మూలం, నేరాలు, సామాజిక వ్యతిరేక ప్రవర్తనలను తగ్గిస్తాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గుట్టాల గోపి పేర్కొన్నారు. పెడన మండలంలోని పెడన ఫంక్షన్ హాల్లో జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా పరిపాలనా యంత్రాంగం సంయుక్తంగా నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ), ప్రభుత్వానికి న్యాయవ్యవస్థలకు మధ్య వారధిగా ఉండి పని చేస్తుందన్నారు. డిఎల్ఎస్ఏ, రాజీ మార్గం ద్వారా కక్షిదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం అందిస్తుందన్నారు. సామాన్యులకు న్యాయం అందుబాటులో ఉంచడం, సాంఘిక దురాచారాల పోరాటంపై ప్రజలకు అవగాహన కల్పించడం, పిల్లల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా దూరమైన వారిని గుర్తించి వారికి చేరువ చేసేలా చర్యలు తీసుకోవడంపై డిఎల్ఎస్ఎ విశేష కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కల్పించుకుని అవసరం మేరకు మాత్రమే వాటిని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రపంచంలో అత్యధిక యువత జనాభా కలిగిన దేశం భారత్ అని, కానీ గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసై జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు సరైన మార్గంలో పయనించాలంటే ముందు తల్లిదండ్రుల ఆలోచనలు, ప్రవర్తన ఆదర్శంగా ఉండాలన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ సమాజంలో ఇప్పటికీ బాల్యవివాహాలు జరగటం విచారకరమన్నారు. వివాహానికి సరైన వయసు లేకపోవడం వల్ల తల్లితోపాటు పుట్టబోయే సంతానికి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు ఉపయోగపడే వినికిడి పరికరాలు, ముగ్గురు లబ్ధిదారులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు అందజేశారు. 14 మంది ఎస్టీ లబ్ధిదారులకు గొర్రెల పెంపకం కోసం రూ.6.30 లక్షల చెక్కును అందించారు. అదేవిధంగా 20,670 మంది డ్వాక్రా సంఘాల సభ్యులకు స్త్రీ నిధి నుంచి రూ.143.94 కోట్ల జీవనోపాదుల రుణాల చెక్కును, 9,458 స్వయం సహాయక సంఘాలకు రూ.726.43 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, అదేవిధంగా సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ కళాకారులు లఘు నాటిక ప్రదర్శన, జానపద గీతాలతో చైతన్యం కలిగించారు.



## శ్రీ కనకదుర్గమ్మ వారికి అన్నదాన పథకానికి విరాళం

**విజయవాడ ఇంద్రకీలాద్రి డిసెంబర్ 20 (మనం న్యూస్ )**శ్రీ అమ్మవారికి అన్న ప్రసాద వితరణ నిమిత్తం : గోవింద స్వామి నగర్, చెన్నై తమిళనాడు వాస్తవ్యులు శ్రీ ఎం. బాబ్జి కుటుంబ సభ్యులు వారి పేరిట ₹1,00,000/- రూపాయలు అన్న ప్రసాద వితరణ నిమిత్తం ఆలయ అధికారులను కలిసి విరాళంగా అందజేశారు

## శ్రీ కనకదుర్గమ్మ ఆలయ దర్శన్ కి వచ్చే భక్తులకు ఇకనుంచి ఆన్లైన్ ద్వారానే అర్జిత సేవలు



**విజయవాడ ఇంద్రకీలాద్రి డిసెంబర్ 20 (మనం న్యూస్ ):** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం - ప్రచార సందేశం ఓం శ్రీ కనక దుర్గాయ నమఃదుర్గ గుడికి వచ్చే భక్తులకు విజ్ఞప్తి శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంను దర్శించేందుకు వచ్చే భక్తులకు తెలియజేయునది ఏమనగా దేవస్థానానికి సంబంధించిన అన్ని ఆలయ సేవలు కేవలం అధికారిక బుకింగ్ మార్గాల ద్వారానే అందుబాటులో ఉంటాయి.దర్శనాలు, అర్జిత సేవలు (ప్రత్యక్ష-పరోక్ష), వసతి, ప్రసాదం మరియు విరాళాలు ఇవన్నీ ఇప్పుడు మనమిత్ర వాట్సాప్ సేవ 9552300009 ద్వారా మాత్రమే బుక్ చేసుకోండి.ఆలయ కౌంటర్లలో టికెట్లు అందుబాటులో లేవు. భక్తులు తమ ప్రయాణాన్ని అనుగుణంగా ముందుగానే ప్రణాళిక చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాము.ఇతర అనధికారిక మార్గాలలో టిక్కెట్లు బుక్ చేయరాదని, మోసాలకు గురికాకుండా అత్యంత జాగ్రత్తగా ఉండవలసిందిగా భక్తులకు సూచించుచున్నాము.భక్తులకు సురక్షితమైన, పారదర్శకమైన మరియు విశ్వసనీయ సేవలు అందించేందుకు దేవస్థానం ప్రభుత్వ ఆదేశాలతో ఈ అధికారిక విధానాన్ని అమలు చేయుచున్నది.అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే!

# ఆరోగ్య ఆంధ్ర దిశగా వడివడిగా అడుగులు

**అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం.**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ సెంట్రల్ ,డిసెంబర్ 20 ( మనం న్యూస్):** సమష్టిగా అడుగులు వేస్తూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకుందామని.. ఈ క్రమంలో ఆరోగ్య ఆంధ్ర సాకారానికి కృషిచేద్దామని, పోలియో అంతమొందినా అప్రమత్తంగా ఉంటూ అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం విజయవాడ, ఓల్ జీజీహెచ్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, రోటరీ, లయన్స్, ఇండియన్ మెడికల్ అసోసియన్ (ఐఎంఏ) తదితర సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పోలియోను అంతమొందించడం జరిగిందని.. అయితే ముందు జాగ్రత్తగా చిన్నారులకు ఆరోగ్యకరమైన బంగారు భవితను అందించాలనే ఉద్దేశంతో అప్రమత్తంగా ఉంటూ పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21న బూత్ స్థాయిలోనూ.. ఈ నెల 22, 23వ తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, ప్రజా రవాణా, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారుల సమష్టి కృషితో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 611 గ్రామీణ బూత్లు, 355 అర్బన్ బూత్లు, 71 మొబైల్ బృందాలు, 35 ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా ప్రత్యేక బృందాలు సేవలందిస్తాయన్నారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర చోట్ల కూడా పాయింట్లు అందుబాటులో ఉంటాయన్నారు.